క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ ప్రచారం

శ్రీకాళహస్తి : పట్టణంలో శనివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి, కుమార్తె పవిత్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ కార్యలయం ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీవాణిరెడ్డి 5వ వార్డులో, పవిత్రారెడ్డి 28వ వార్డులో పర్యటిస్తారని పేర్కొంది. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరింది.

నేడు రాజేష్ ప్రచారం

నాగలాపురం: మండలంలో శనివారం వైఎస్సార్ సీపీ సత్యవేడు అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు టి.అపరంజిరాజు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని కారణి, చిన్నాపట్టు, సుబ్బానాయుడు కండ్రిగ పంచాయతీల్లో ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సొంతగూటికి సర్పంచ్ రామ్మూర్తి


సర్పంచ్ రామ్మూర్తికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రాజేష్

నారాయణవనం: రెండు రోజుల కిందట తెలుగుదేశం పార్టీలో చేరిన మండలంలోని వెత్తలతడుకు సర్పంచ్ రామ్మూర్తి మళ్లీ వైఎస్సార్ సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి సత్యవేడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కండువాను రామ్మూర్తిని పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మూర్తి మాట్లాడుతూ ఒత్తుళ్ల కారణంగా రెండు రోజుల కిందట టీడీపీలోకి రమ్మని ఆపార్టీ అభ్యర్థి కండువా వేశారని అన్నారు. దీంతో సన్నిహితులు, కుటుంబ సభ్యుల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. దీనికి తోడు టీడీపీలో ఇమడలేకపోయానని అన్నారు. వైఎస్సార్ సీపీలోకి రావడంతో తల్లి ఒడిలో చేరిన అనుభూతి కలిగిందని రామ్మూర్తి పేర్కొన్నారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి సారథ్యంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పంచాయతీ నుంచి అత్యధిక మెజారిటీ తీసుకువస్తానని పేర్కొన్నారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ముఖ్య ఎస్సీ నాయకులు కిరణ్, అశోక్, రాజా, ఎంపీటీసీ సభ్యుడు రవి, మాజీ సర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల ఊరేగింపు



ఏర్పేడు: నవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల చిత్రపటాల ఊరేగింపు వైభవంగా జరిగింది. మందిరాలు, ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉభయ దాతల ఆధ్వర్యంలో విశేషాలంకరణతో 9 రోజులపాటు పూజలు నిర్వహించారు. చివరి రోజున సీతారాముల చిత్రపటాలకు విశేషాలంకరణ చేసి పురవీధుల్లో ఊరేగించారు.

సుధీర్ హింసా రాజకీయాలకు బుద్ధి చెబుతాం

శ్రీకాళహస్తి: ఊరందూరు గ్రామంలో మూడు కైకాల కులస్తుల కుటుంబాలు ఉన్నాయని, గురువారం రాత్రి ఒక కుటుంబంలోని వైఎస్సార్ సీపీకి చెందిన దిలీప్ ట్రాక్టర్‌ను తగలబెట్టడం దారుణమని సంఘం నేత హరిప్రసాద్ ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కైకాల కులస్తుల మూడు కుటుంబాలు వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ఉన్నారని ట్రాక్టర్‌ను తగులబెట్టి బెదిరింపులకు గురి చేస్తూ హింసా రాజకీయాలకు తెరలేపడం నీచాతినీచమన్నారు. ఊరందూరు గ్రామంలో ఎవరూ ఇతర పార్టీల నాయకులు ఉండకూడదనడం సరి కాదని తెలిపారు. గతంలోనూ సుధీర్ రెడ్డి కైకాల కులస్తులపై దౌర్జన్యం చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైంది కాదన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి ఇలా నియంతృత్వ పోకడలతో వ్యవహరించడం, ఆ కుటుంబంపై కక్ష సాధింపుగా ట్రాక్టర్‌ను తగులబెట్టి వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలను కోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి కైకాల సంఘం తరఫున బాసటగా నిలుస్తామన్నారు. ఎన్నడూ లేని ఘటనలు సుధీర్‌రెడ్డి అత్యుత్సాహంతో జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామన్నారు. కైకాలసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామ కల్యాణం



శ్రీకాళహస్తి: పట్టణంలోని వెలంపాళెం వద్ద రామాలయంలో నవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. మహిళా భక్తులు సారెను సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. నిర్వాహకులు నాగరాజు, భాస్కర్, రాజేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేను లోకల్..

- పేదల సేవకుడిగా పనిచేస్తా
- అరాచకాలను ప్రోత్సహిస్తున్న సుధీర్
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: గత ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకుడిలా పనిచేసినా తాను లోకల్ అని, ఎన్నికల సమయంలో మాత్రమే చుట్టపు చూపుగా వచ్చే టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ నాన్ లోకల్ అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ పేదల పార్టీ అని, టీడీపీ శ్రీమంతుల పార్టీ అని తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలోని కొత్త కండ్రిగలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో హైదరాబాద్‌కే పరిమితమైన బొజ్జల సుధీర్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజల వద్దకు వచ్చారని పేర్కొన్నారు. తాను పేదల కన్నీళ్లు తుడిచేందుకు ఉన్నానని, వారు యాక్షన్ చేసేందుకు ఉన్నారని పేర్కొన్నారు. సుధీర్‌రెడ్డితో పేదలు మాట్లాడాలంటే హైదరాబాద్, గోవా, మలేషియా, సింగపూర్‌కు రూ.వేలు ఖర్చు పెట్టుకుని వెళ్లాల్సి ఉంటుందన్నారు. తనను శ్రీకాళహస్తి కార్యాలయంలో ఎప్పుడైనా కలుసుకోవచ్చని తెలిపారు. 30 ఏళ్ల పాలనలో బొజ్జల కుటుంబం శ్రీకాళహస్తిలో దోచుకుని హైదరాబాదులో దాచుకుందని ఆరోపించారు. తాను బెంగుళూరులో సంపాదించి ఇక్కడ ఖర్చు పెడుతున్నానన్నారు. మంచి నాయకుడికి మద్దతు ఇవ్వాలని కోరారు.

టీడీపీ నాయకులు సిగ్గుపడాలి

సుధీర్‌రెడ్డి స్వగ్రామమైన ఊరందూరులో వైఎస్సార్ సీపీకి మద్దతు ఇస్తున్నారని ఓ కుటుంబానికి చెందిన ట్రాక్టర్‌ను దగ్ధం చేయడం దేనికి సంకేతమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మండిపడ్డారు. శ్రీకాళహస్తిలోని కుమారస్వామి తిప్ప వద్ద మురళి అనే వ్యక్తిపై టీడీపీ గూండాలు దాడిచేసి గాయపరిచారని తెలిపారు. ఇప్పటి వరకు శ్రీకాళహస్తిలో ఇలాంటి హింసా సంస్కృతి లేదన్నారు. ఇలాంటి అరాచాకాలు చేసే వ్యక్తి నాయకుడా అని టీడీపీ నాయకులు సిగ్గుపడాలని చెప్పారు. తాను ఫోన్ వాడేటప్పటి నుంచి ఒకే నంబరును వినియోగిస్తున్నానని, సుధీర్ రెడ్డి ఇప్పటికి 10 సిమ్ కార్డులు మార్చినట్లు పేర్కొన్నారు. తాను ఓడి పోయినా శ్రీకాళహస్తిలో ఉంటానని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేయాలని కోరితే సుధీర్ ముందుకు రాలేదన్నారు. రైతులు బాగుండాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని, కరువురావాలంటే చంద్రబాబు నాయుడు రావాలని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సర్పంచ్ గంగాధరం, పెంచలయ్య, ఎంపీటీసీ సభ్యుడు భరత్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు హరినాథరెడ్డి, సీవీ రమణయ్య యాదవ్, శంకరయ్య, శంకర్, సుబ్బరాయులు, పత్రా సిద్ధయ్య, పరమాల చంద్రశేఖర్, కేశవులురెడ్డి, రాంబత్తెయ్య, రాజులపాలెం రమేష్, దామోదరంరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉంది


ఎన్నికల ప్రచారంలో బియ్యపు పవిత్రారెడ్డి, నాయకులు

ఏర్పేడు: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఓటు అడిగే హక్కుఉందని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నచ్చనేరి, నాగంపల్లె, దుర్గిపేరి, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే టీడీపీ నైజమన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. నవరత్నాల పథకాలతో పేదల జీవితాలు బాగుపడ్డాయని తెలిపారు. గత టీడీపీ పాలనలో పేదలు ప్రభుత్వ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీ సిఫారస్సులతో పాటు నాయకుల అండదండల కోసం నానా అవస్థలు పడిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ఒక్క బియ్యపు మధుసూదన్‌రెడ్డికే సాధ్యమని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, వైస్‌ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, బీసీ సంఘం జిల్లా నాయకుడు వడ్లతాంగళ్ బాలాజీరెడ్డి, సర్పంచ్ మునిరామయ్య, పెంచలయ్య, మోహనప్రియ, మాజీ సర్పంచ్ మునిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు పత్రా సిద్ధయ్య, పరమాల చంద్రశేఖర్, గోవిందరెడ్డి, మునిచంద్రారెడ్డి, ధనుంజయరెడ్డి, మధురెడ్డి, భాస్కర్‌రెడ్డి, కేశవులురెడ్డి, గాలి గుణశేఖర్ నాయుడు, చెంగల్‌రాయులు, సురేఖ, కరీముల్లా, రాంబత్తెయ్య, రాజులపాలెం రమేష్, బాలకృష్ణారెడ్డి, చిరంజీవి, బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా ఊంజల్ సేవ


ఊయలలో సేదతీరుతున్న అమ్మవారు

నారాయణవనం: శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం ఉంజల్ సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ ప్రసిద్ధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఉదయం 7 గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామికి, 8 గంటలకు శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవార అభిషేక పూజలను పూర్తి చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా తీసుకు వెళ్లి ఊంజల్ మండపంలో ఉయ్యాలపై కొలువుదీర్చారు. ఉయలలో సేదతీరుతూ అమ్మ వారు భక్తులను కరుణించారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి


ప్రచారం చేస్తున్న షేక్ సిరాజ్‌బాషా

శ్రీకాళహస్తి: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ షేక్ సిరాజ్ బాషా అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఏకమై టీడీపీ, జనసేన, బీజేపీలను ఓడించాలన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు షేక్ జుంలేషా, మీర్జానా, ఫజల్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా కుంభాభిషేకం

సత్యవేడు: ఇరుగుళంలో శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం శుక్రవారం వైభవంగా జరిగింది. అన్నదానం చేశారు. గ్రామోత్సవం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సత్య వేడు అభ్యర్థి నూకతోటి రాజేష్ పూజల్లో పాల్గొన్నారు. ఆయనకు ధర్మకర్త, , వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె. సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ప్రతిమ స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు.

సత్యవేడులో 7 నామినేషన్ల తిరస్కరణ


నామినేషన్లు పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు

సత్యవేడు : సత్యవేడు అసెంబ్లీ (ఎస్సీ) స్థానానికి దాఖలైన 17 నామినేషన్లు ఆమోదించామని, ఏడు నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు ప్రకటించారు. శుక్రవారం అందరి అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలించినట్లు తెలిపారు.

ఆమోదించిన అభ్యర్థుల జాబితా

నూకతోటి రాజేష్ యువజన సమాఖ్య రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్‌సీపీ), కె.ఆదిమూలం(తెలుగుదేశం), బాలగురవం బాబు(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), సి.సుప్రియ(బహుజన సమాజ్ పార్టీ), జి.విజయకుమార్ (లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ), వి.కిరణ్(జై భారత్ నేషనల్ పార్టీ), ఇండిపెండెంట్లు.. కె.రాజయ్య, కోగిల వెంకటాచలం, కొల్లా విజయకుమార్, ఎస్.చెంగయ్య, జె.రాజశేఖర్, జడ్డా మేఘన, టి.బత్తయ్య, వై.రమేష్‌బాబు, వెంపల్ల కృష్ణారావు, వెట్టి వెంకటేష్, సి.కరణ్‌కుమార్.

తిరస్కరించిన అభ్యర్థుల జాబితా

హెచ్.హేమలత(తెలుగుదేశం), ఏబీ ఫారాలు సమర్పించలేదు. ఎస్. సురేష్(స్వతంత్ర), ఫారం 26 లోని అఫిడవిట్ 8వ పేజీలో సంతకంలేదు. కోనేటి సుమన్ కుమార్, టీడీపీ డమ్మీ అభ్యర్థి, ఒక్క ప్రతిపాదకునితో దాఖలు చేశారు ప్రధాన అభ్యర్థి కోనేటి ఆదిమూలం నామినేషన్ ఆమోదించడంతో సుమన్‌కుమార్ నామినేషన్ తిరస్కరించారు. ఏ.చిట్టిబాబు(నీతి నిజాయతీ పార్టీ), ప్రతి పాదించిన రెండో వ్యక్తి అసలైన వ్యక్తి కాకపోవడంతో తిరస్కరించారు. బాలగురవం సుజాత, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థి నామినేషన్ ఒక్క ప్రతిపాదకునితో దాఖలు చేశారు. ప్రధాన అభ్యర్థి బాలగురవం బాబు నామినేషన్ ఆమోదించడంతో సుజాత నామినేషన్ పత్రం తిరస్కరించారు. వి.థామస్ అఫిడవిట్‌లో కొన్ని పేజీల్లో సంతకాలు లేకపోవడంతో తిరస్కరించారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం



చిత్తూరు కండ్రిగ ఏఏడబ్ల్యూలో ప్రచారం చేస్తున్న రాజేష్, పార్టీ నాయకులు, చిత్తూరు కండ్రిగ ప్రచారంలో రాజేష్

నారాయణవనం: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని సత్యవేడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని అరణ్య కండ్రిగ, చిత్తూరుకండ్రిగ, ఈశ్వర వైసీ, పడివేటమ్మ వైసీ, వెత్తలతడుకు, వెత్తల తడుకు ఏఏబ్ల్యూ, చిరంజీవి ఎస్టీ కాలనీల్లో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాజేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో జగనన్న నిలిచిపోయారని తెలిపారు. వన్స్‌మోర్ జగనన్న నినాదాన్ని నిజం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు పొత్తులు, కులసమీకరణలపైనే ఆధారపడి రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. అభివృద్ధే లేదని అసత్య ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు. గాంధీజీ కలలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్య స్థాపన కోసం సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే అన్ని సేవలు అందించడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. కరోనా సమయంలో వలంటీర్ వ్యవస్థతో మృత్యువును సైతం ఎదుర్కొన్నామని తెలిపారు.

బాబు పాలనలో అంతా వంచన

జగనన్న పాలనలో నిజాయతీ, నిబద్ధత ఉంటే, చంద్రబాబు పాలన మోసం, వంచనతో జరిగిందని రాజేష్ ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల ప్రతి హామీని నెరవేర్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని వందశాతం అమలు చేశాకే ప్రజల ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇవ్వడంతోపాటు, నూరు పేజీల మేనిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆరోపించారు. సామాజిక అభివృద్ధి, సంక్షేమం వైపు నడవాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తిని, సత్యవేడు ఎమ్మెల్యేగా తనను మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు అన్నాదొరై, సాయిరవి, వెంకటరమణ, కిరణ్, సుబ్రమణ్యంయాదవ్, ప్రకాష్, వెంకటేష్, మనోహర్, షోడా మణి, హేమచంద్రారెడ్డి, ఆర్ముగం, ఏలుమలై, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి ముదిరాజ్ సంఘం నేత


కన్నయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: ముదిరాజ్ సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు వల్లమ కన్నయ్య వైఎస్సార్ సీపీలో చేరారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కన్నయ్య మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేస్తున్న కృషిని నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బర్రి హేమభూషణ్‌రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, సుధాకర్, శేఖర్, పుట్టా హరినాథ్, సుదర్శన్‌రెడ్డి, న్యాయవాదులు శేఖర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నర ఏళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి


ప్రచారంలో బియ్యపు శ్రీవాణి రెడ్డికి ఆత్మీయ స్వాగతం


మహిళలకు నమస్కరిస్తున్న శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాలుగున్నర ఏళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి చేసి చూపారని ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికీ అందాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలన్నారు. అడుగడుగునా ఆమెకు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు. నాయకులు పగడాల రాజు, కంతా ఉదయ్, బుల్లెట్ జయశ్యామ్, చంద్రరాజు, పసల సుమతమ్మ, యుగంధర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సుధాకర్, దామురెడ్డి, గరికపాటి చంద్ర, ప్రకాశం పంతులు, శంకర్, రాజా, సుధా, శేఖర్, రమణమ్మ, భారతి, ప్రభాకర్, మహేష్ పాల్గొన్నారు.

జగనన్నతోనే పారదర్శక పాలన


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా ప్రగతి పాలన సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి మద్దతుగా శుక్రవారం ఆయన మండలంలోని రెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి గత ఐదేళ్లుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలందించినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటాద్రి, దాము, శ్రీను, మూర్తి, మస్తాన్, దేవిప్రసాద్, నవీన్, సురేంద్రయాదవ్, వెంకయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, గురుమూర్తి, వెంకటరమణ, సుబ్రమణ్యం, చెంగల్రాయమ్మ, గురవమ్మ, బుజ్జమ్మ, వేమాలమ్మ, మమత, రంగమ్మ, పద్మమ్మ, వెంకటలక్ష్మి, రాజమ్మ, గురవయ్య, లక్ష్మమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను ఆశీర్వదించండి


24వ వార్డు ప్రచారంలో అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు

శ్రీకాళహస్తి: సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 24 వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో జగనన్న అమలు చేసిన సంక్షేమ లబ్ధిని వివరించారు. నవరత్నాల పథకాల లబ్ధి అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ అందాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి 30ఏళ్ల అభివృద్ధిని నాలుగునన్నర ఏళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గత ఎన్నికలకంటే మరింత మెజారిటీ ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆకాకిరణ్, మున్నా, పగడాల రాజు, పుట్టం రాజా, ముదిరాజ్, కంతా ఉదయ్‌కుమార్, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్‌నాయుడు, శరవణకుమార్, విజయకుమార్‌రెడ్డి, మాధవయ్య, జబ్బార్, షేక్ జిలాని, శ్రీనివాసులు సురేష్, గరికపాటి చంద్ర, ఎంఆర్ మురళీయాదవ్, బుగ్గ హరి, సునీతాసింగ్, షర్మిలాఠాగూర్, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణం


విశేషాలంకరణలో స్వామి, అమ్మవార్లు

పిచ్చాటూరు: మండలంలోని వెంగళత్తూరులో శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయ కుంభాభిషేకంలో భాగంగా శనివారం కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. ఉదయం ఆలయ ఆవరణలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులు చేసి వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. వెంగళత్తూరుతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరై భక్తిపారవశ్యం పొందారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.


తిలకిస్తున్న భక్త జనం